ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 6 | జూన్ | 2024 | పేజీలు : 4



## మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో అవగాహన కల్పించాలి : ఐటిడీఏ పీవో

**భద్రాచలం, జూన్ 5, ప్రజాజ్యోతి :**

ఆదివాసి గిరిజన గ్రామాలలో అక్కడక్కడ వర్షాలు పడుతున్నందున ఇంటి పరిసరాలలో ,డ్రైనేజీలలో ,వీధులలో వర్షపు నీరు నిలువ ఉన్నచోట దోమలు వృద్ధి చెంది దోమ కాటు వలన మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున నీరు నిల్వ ఉండకుండా గిరిజన కుటుంబాలు తగిన జాగ్రత్తలు తీసుకోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాలలో దోమలు వృద్ధి చెందే పరిసరాలలో దోమల మందు



మిగతా 2 లో..







## అకాల వానలు.. సీజనల్ వ్యాధులతో...

# జాగ్రత్త...!


- తొలకరి చినుకులతో సేదతీరుతున్న ప్రజలు
- అకాల వానలు, సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి
- సురక్షితమైన నీటిని తాగాలి
- దోమలు లేకుండా చూసుకోవాలి


2 లో

**మణుగూరు, ప్రజాజ్యోతి**

ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు అడపా దడపా కురిసే వర్షాలతో ప్రాణం లేచినట్లుగా ఉంది. ఎన్నాళ్ళకు గుర్తొచ్చావే వాన... అంటూ పిల్లలు పాటలు పాడుకుంటూ కనిపించారు. ఈ వానలతో వ్యాధులు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యులు సూచిస్తున్నారు. వర్షంలో తడిస్తే ముందుగా వచ్చేది జలుబు, దీనితో జ్వరం, దగ్గు కూడా వస్తాయి. శరీరంలో తగినంత వ్యాధి నిరోధక శక్తి లేకపోవడంతో కొంతమందిలో సీజన్‌తో సంబంధం లేకుండా జలుబు వస్తుంది. జలుబుతో పాటు మలేరియా, టైఫాయిడ్, అతిసార వ్యాధులు కూడా ఎక్కువగానే వచ్చే అవకాశాలు ఉన్నాయని సకాలంలో వైద్యం తీసుకోకపోతే ప్రాణాంతకం కూడా. ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే ఈ సమస్యలు మరింత ఎక్కువగా ఉంటాయి. పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు...

## 9 మంది మావోయిస్టులు అరెస్టు





**భద్రాచలం, జూన్ 5, ప్రజాజ్యోతి**

చతిస్గడ్, బీజాపూర్ జిల్లా,ఫర్సెగఢ్ మరియు మద్దెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. 05.00 లక్షల రివార్డు కలిగిన ఏ సి ఎం సభ్యుడు , 05 మంది మిలీషియా సభ్యులతో సహా మొత్తం 09 మంది మావోయిస్టులు అరెస్ట్. 9 మంది మావోయిస్టులు పోలీస్ స్టేషన్ ఫర్సెగఢ్ మరియు మద్దెడ్‌ల వేర్వేరు విచారణలలో అరెస్టు చేయబడ్డారు, వారు హత్య, ఐఇడిని నాటడం, రహదారిని కత్తిరించడం, కరపత్రాలు ఉంచడం మరియు లెవీ వసూలు వంటి సంఘటనలలో పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి ఫర్సెగఢ్ వాహనంలో ఐ ఈ డీ పేలుడు ఘటన లో పాల్గొన్న ఐదుగురు నిందితులు మిలీషియా సభ్యులను అరెస్టు చేశారు. అరెస్టు చేసిన మావోయిస్టులకు ఒక్కొక్కరికి 10,000 రూపాయల రివార్డు ప్రకటించారు. మద్దెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమన్‌పల్లి -బందెపర మధ్య జరిగిన సెర్చ్ ఆపరేషన్‌లో పేలుడు పదార్థాలతో 04 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా, అరెస్టయిన మావోయిస్టులో మద్దెడ్ ఏరియా కమిటీ సభ్యుడు కూడా ఉన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ సందర్భంగా ఫర్సెగఢ్ మరియు మద్దెడ్ పోలీస్ స్టేషన్‌లలో వివిధ ప్రాంతాల నుండి 09 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన సోదాల్లో సోమన్‌పల్లి, బండేపర రహదారిపై 04 మంది మావోయిస్టులు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి పేలుడు పదార్థాలు, మోర్టార్, సేఫ్టీ ఫ్యూజ్, జిలెటిన్ స్టిక్, ప్రభుత్వ వ్యతిరేక కరపత్రం, నిషేధిత మావోయిస్టు సంస్థ బ్యానర్‌ను స్వాధీనం చేసుకున్నారు. 15/05/2024న ఫర్సెగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో, 05 మంది మావోయిస్ట్ నిందితులు మాండెం-కుప్రేల్ నుండి పోలీస్ స్టేషన్ ఇంచార్జి ఫర్సెగర్ వాహనంపై దాడి చేసి దాడికి పాల్పడ్డారు. పట్టుబడిన మావోయిస్టులకు ఒక్కొక్కరికి రూ.10,000 రివార్డు ప్రకటించారు. అరెస్టయిన మావోయిస్టుపై పోలీస్ స్టేషన్ మద్దెడ్ మరియు పోలీస్ స్టేషన్ ఫర్సెగఢ్‌లో చట్టపరమైన చర్యలు తీసుకున్న తర్వాత, అతన్ని జ్యుడీషియల్ రిమాండ్‌పై గౌరవనీయమైన కోర్టు ముందు హాజరుపరిచారు.

# మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో అవగాహన కల్పించాలి : ఐటిడీఏ పీవో

(మొదటి పేజీ తరువాయి)

పిచికారి చేయాలని, అలాగే ప్రతి ఇంటిలోపల దోమల మందు చల్లే సమయంలో సంబంధిత సిబ్బంది గిరిజనులకు అవగాహన కల్పించి దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందు పిచికారి చేయాలని, అందుకు గిరిజన ప్రజలు తప్పనిసరిగా సిబ్బందికి సహకరించాలని అన్నారు. టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వచ్చినవారు ప్రైవేట్ హాస్పిటల్ కి మరియు ల్యాబ్ కి వెళ్ళినట్లయితే అధిక ఫీజులు వసూలు చేసే అవకాశం ఉన్నందున, వ్యాధులు ప్రబలిన గ్రామాల యొక్క సమాచారం వైద్య శాఖ వారికి అందించినట్లయితే ఆయా గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యం అందిస్తారని అన్నారు. సంబంధిత వైద్య సిబ్బంది పట్టణ ప్రాంతాలలో టైర్లు పంచర్లు వేయు షాపులను గుర్తించి, వారికి ముందుగానే నోటీసు అందించి పాత టైర్లు లేకుండా చూడాలని, అలాగే సురక్షితమైన మంచినీళ్లు అందే విధంగా చర్యలు చేపట్టాలని, ఆశ వర్కర్, ఏఎన్ఎం ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు, నీటి కలుషితం వల్ల కలరా, డయేరియా నీళ్ల విరోచనాల వంటి వ్యాధులపై గిరిజన కుటుంబాలకు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని, వీధులలో ఏర్పాటు చేసిన తోపుడు బండ్లపై ఆహార పదార్థాలు దుమ్ము, ధూళితో ఉండటం వల్ల అలాంటి ఆహారం తినడం వల్ల టైఫాయిడ్, మలేరియా, పచ్చకామెర్లు తదితర వ్యాధులు ప్రబలుతాయని, అలాగే భోజనం హెూటల్స్ మరియు దాబాల్లో మాంసాహారం, కుళ్ళిన ఆహార పదార్థాలు తినడం వల్ల వ్యాధులు సంక్రమిస్తాయని గిరిజనులకు తెలియజేస్తూ, అటువంటి నాసిరకమైన ఆహార పదార్థాల జోలికి వెళ్లకుండా వైద్య సిబ్బంది గిరిజనులకు తెలియజేయాలని ఆయన అన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం, జూన్ 5, ప్రజాజ్యోతి:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో బుధవారం గ్రీన్ ర్యాలీని పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి కొత్తగూడెం క్లబ్ వరకు పర్యావరణ ఇంజనీర్ రవీందర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్యాప్స్ విడుదల చేసి ర్యాలీలో పాల్గొన్న వారందరికి పంచారు. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జూన్ 5 సందర్భంగా ప్రత్యేక ఉద్దేశమైన నేల పునరుద్ధరణ, ఎడారీకరణ కరువును తట్టుకోవడం అనే అంశంపై అవగాహన సదస్సును కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పర్యావరణ ఇంజనీ ర్ అధికారి మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య నియంత్రణ చట్టాలు జిల్లాలో వాటి అమలును పరిశ్రమలు, ప్రజలు వారి దైనందిత జీవితంలో తెలుసుకోవలసిన పర్యావరణహితమైన చర్యల గురించి వివరించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి వాటికి బదులుగా నారా సంచులను వాడాలని కోరారు. ఈ సందర్భంగా పర్యావరణ ఇంజనీరింగ్ అధికారి నారా సంచు లను వచ్చి కార్యక్రమంలో పాల్గొన్న వారికి అందజేశారు. ఈ ర్యాలీలో కేటీపీఎస్, సింగరేణి ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర పరిశ్రమల అధికారులు, ప్రతినిధులు సింగరేణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధులతో జాగ్రత్త...!




**మణుగూరు, జూన్ 5, ప్రజాజ్యోతి:**
ఓ చిన్న నిర్లక్ష్యపు ధోరణి ప్రాణాంతక వ్యాధులకు దారి తీస్తుంది. తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ వ్యాధుల బారినపడకుండా నివారించవచ్చు. సీజనల్గా వచ్చే ప్రాణాంతక వ్యాధులు...

**డయేరియా:** ఈ వ్యాధి కలుషితమైన ఆహారం, నీళ్ళు త్రాగడం వలన వచ్చే ప్రమాదం ఉంది. ఈ సీజన్లో సాధ్యమయినంత వరకు సురక్షితనీటిని తాగడంతోపాటు వేడిగా ఉన్న పదార్ధాలనే తీసుకోవాలి. ఎప్పుడూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి.

**డెంగ్యూ :** వర్షాకాలంలో అతివేగంగా వ్యాపించే ప్రమాదకరమైన వ్యాధి. ఎడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటువల్ల ఈ వ్యాధి వస్తుంది. విపరీతమైన జ్వరం, ప్లేట్లెట్స్ పడిపోవడం, తలనొప్పి, కీళ్ళనొప్పులు, శరీరంపై దద్దుర్లు, జలుబు, దగ్గు ఈ వ్యాధి లక్షణాలు. జ్వరం వస్తూ పోతూ ఉంటుంది.

**మలేరియా:** ప్లాస్మోడియం అనే దోమ కుట్టడం వలన ఈ వ్యాధి సోకుతుంది. వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత లేకపోవడంతో ఈ దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతాయి. వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వ్యాధులతో ప్రమాదం పొంచిఉంటుంది. వర్షాకాలం తడవకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు అవసరం.

# అందని ద్రాక్ష... ప్రభుత్వ వైద్యం

## ప్రబలుతున్న విష జ్వరాలు
## ప్రాణాలు కోల్పోతున్న ఏజెన్సీ ప్రజలు
## సీపీఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు

**చర్ల, జూన్ 5, ప్రజాజ్యోతి**
చర్ల మండల కేంద్రంలో పలు గ్రామాలలో విష జ్వరాలు ప్రబలుతున్నాయి. దళిత, గిరిజన, గ్రామాల ప్రజలు వైద్య అందక ప్రాణాలు కోల్పోతున్నారు చర్ల మండలంలో లక్ష్మి కాలనీ పంచాయతీలో ఒకే ఇంట్లో డెంగ్యూ జ్వరంతో ఇద్దరు అన్నదమ్ములు చనిపోయిన, పలు పత్రికలో ప్రచురించబడిన కూడా అధికారులకు చలనం లేదు. జ్వరాలు వస్తున్న, ప్రాణాలు కోల్పోతున్న ప్రజలకు భరోస ఇవ్వని వైద్యులు, ప్రత్యేక అధికారుల పాలల్లో ప్రజా పాలన గాడిలో పడుతుందనుకుంటే మొత్తానికే సర్వనాశనం అయిపోయిందని ప్రజలు వాపోతున్నారు. చర్ల మండలంలో చర్ల, లక్ష్మి కాలనీ, విజయ కాలనీ, మొగలపల్లి, ఆనంద కాలనీ, సత్య నారాయణపురం, తేగడ, కొత్తపల్లి, పెద్దిపల్లి, చిన్న మిసి లేరు, ప్రాంతాల ప్రజలు విష జ్వరాలు వచ్చి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. సరైన వైద్యం అందక ,వైద్యం కోసం ప్రవేట్ హాస్పిటల్ వైపు పరుగులు తీస్తున్నారు. వేలకు, వేలు డబ్బులు ఖర్చు అయినా కూడా, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. కాళ్ళ వాపులు, బ్లడ్ ఒంట్లో లేక పోవడం, రక్త కణాలు తగ్గిపోవడం, కామెర్లు, విరేచనాలు, కొంతమంది నీరసంతో మంచానికే పరిమితం, కాళ్ళ వాపులతో వస్తున్న జ్వరాలకు సరైన వైద్యం చేయలేక చేతులెత్తేస్తున్న వైద్యులు, కాళ్ళ వాపు జ్వరాలతో ప్రజలు నడవలేక ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంలో




గ్రామాలలో వైద్యంపై సరైన అవగాహన సదస్సులు నిర్వహించకపోవడం అధికారులలోపం, స్పష్టంగా కనిపిస్తుంది. గ్రామపంచాయతీలలో బ్లిచింగ్ పౌడర్, పంచాయతీ పరిసరాల పరిశుభ్రత పనులు సరైన సమయంలో చేయకపోవడం, దోమల మందు పిచికారి, ముందస్తుగా చర్యలు చేపట్టకపోవడం వలన, దోమల పెరిగి, కుట్టి ప్రజలకు జ్వరాలు ప్రబలుతున్నాయి. ప్రజల ఆరోగ్యంతో అధికారులు ఆటలాడుతున్నారు. అధికారుల లోపం స్పష్టంగా కనిపిస్తున్న సంబంధిత అధికారులను , పై అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టా పోవడం ప్రజల ప్రాణాలపై అధికారుల తీరు, నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నాయని ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. చర్ల మండల కేంద్రంలో సరైన వైద్యులు లేక దళిత ,గిరిజన ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం, చర్ల మండల కేంద్రంలో ఉన్న హాస్పటల్ ను సూపర్ స్పెషాలిటీ వైద్యశాలగా తీర్చిదిద్ది సీనియర్ డాక్టర్లుతో నియమకాలు చేపట్టాలని చర్ల మండలంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలల్లో పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించాలని, ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు అండగా ప్రభుత్వం నిలబడాలని సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు అన్నారు.

# కార్మిక నాయకులు కొడిపల్లి శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయం

**మణుగూరు రూరల్, జూన్ 5, ప్రజాజ్యోతి:**
మణుగూరు ఏరియా సింగరేణి కార్మిక నాయకులు హెచ్ఎంఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు అమరుడు కొడిపెల్లి శ్రీనివాస్ తృతీయ వర్ధంతి బుధవారం నాడు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభ మరియు రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా ఏరియా ఇన్ చార్జ్ జిఎం తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ,విశిష్ట అతిథిగా హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు, ముందుగా శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించారు, ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడారు ,మాటలలో ముక్కుసూటితనం చేతలలో పది మందికి మేలు చేయాలని తపన కలిగిన వ్యక్తిగా, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల చురుకైన పాత్రను పోషించడమే కాకుండా రెండవ దశ తెలంగాణ ఉద్యమంలో, అంబేద్కర్ ఆశయ సాధకునిగా కూడా తన వంతు కర్తవ్యం గా మణుగూరు ఏరియాలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన



పాత్ర మరువలేనిది అన్నారు, తృతీయ వర్ధంతి సందర్భంగా శ్రీనివాస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి దాతల నుండి సేకరించిన రక్తాన్ని ఖమ్మానికి చెందిన తల సేమియా సికిల్ సెల్ సొసైటీ వారికి అందజేయటం ఒక బృహత్తర కార్యక్రమంగా వారు అభివర్ణించారు, రక్త దాతలకు అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజే శారు, ఏరియా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు శ్రీనివాస్ సతీమణి హెచ్ఎంఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కొడపల్లి శ్రీలత మాట్లాడుతూ తన భర్త శ్రీనివాస్ లేని లోటు ఎవరు తీర్చలేనిదని ఆయన మరణానంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ పురస్కారం లభించిందని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ఏరియాలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అన్ని విధాలుగా సహకరిస్తున్న హెచ్ఎంఎస్ నాయకులకు కార్యకర్తలకు సింగరేణి ఉద్యోగులకు అధికారులకు స్వచ్ఛంద సంస్థలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం సహపంక్తి భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఏరియా ఎస్ ఓ టూ జిఎం డి శ్యాం సుందర్, ఓసి-2 మేనేజర్ కే సురేష్ కుమార్, ఏరియా ఎస్సీ ఎంప్లాయిస్ లైజన్ ఆఫీసర్ ఎం నరసింహారావు, సింగరేణి అధికారుల సంఘం ఏరియా నాయకులు దావులూరి శ్రీనివాస్,సింగరేణి వైద్యులు ఇన్నయ్య,సీనియర్ పిఓ ఎండి మదార్ సాహెబ్, పి రమేష్,సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు వై రాంగోపాల్, మేకల ఈశ్వర్, ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు, సిఐటియు నాయకులు వి వెంకటరత్నం, ఐ ఎఫ్ టి యు నా సర్ పాషా, మంగీలాల్, హెచ్ఎంఎస్ అధ్యక్షులు జక్కుల నారా యణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్, దరిసా రమేష్ బాబు,ఏరియా సమన్వయకర్త జీవన్ జోయల్, రాజేంద్రప్రసాద్, శ్రీరాంపూర్ హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షులు సారయ్య, కొత్తగూడెం హెచ్ఎంఎస్ ఉపాధ్య క్షులు ఆంజనేయులు ఆసిఫ్, అనిల్ రెడ్డి, విజయ్ కుమార్, ఆ నలుగురు స్వచ్ఛంద సంస్థ గుర్రం శ్రీనివాస్, న్యాయవాది వెంకటరత్నం, డాక్టర్ రాజ్ కుమార్, నరేష్ శ్రీనివాస్ బంధుమిత్రులు దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐటీసీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**బూర్గంపహాడ్, జూన్ 5, ప్రజాజ్యోతి**

ఐటీసీ ఫ్యాక్టరీ గేట్ నందు పర్యావరణ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మికులు, ఐటిసి యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా కే రాంబాబు, ప్రపుల్ల కుమార్, సమంత సింగర్ పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖనం, నినాదాలు, క్విజ్ కాంపి టీషన్



తదితర పోటీల్లో గెలుపొందిని విజేతలకు అతిథులు చేతుల మీదగా ప్రోత్సాహక బహుమతులు పిల్లలకు, కార్మికులకు ,గృహిణులు కు, మేనేజ ర్లకు అందజేశారు. ఐటీసీ యూనియ న్ నేత కనకమెడలహరిప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావం ణ రక్షణకు సంబంధించిన అన్ని మార్గాలను కార్మికులకు వివరిం చారు. పర్యావరణ పైఅవగాహన కలుగజేశారు. పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్య క్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కే రాంబాబు, జయంత్ కుమార్, ప్రపుల్ల కుమార్, జయంత్ కుమార్ దాస్, సమంత సింగర్, టీఎస్ భాస్క ర్, రవికుమార్, చంగల్ రావు , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష ఏదైనా.. విజయం లిటిల్ ఫ్లవర్స్‌కే సొంతం

**– నీట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ప్రభంజనం**

**భద్రాచలం, జూన్ 5, ప్రజా జ్యోతి**



ఎన్ టి ఏ ప్రకటించిన నీట్ 20 24 ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన బి శర్వాణి పావని. 538/720 మార్కులు సాధించి 8071వ ర్యాంకు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే చరిత్రను సృష్టించారు. అంతేకాకుండా మరో విద్యార్థిని బి మేఘన 495/720 మార్కులతో సత్తా చాటగా ఎన్ మేఘన 465/720 మార్కులు సాధించడంతో లిటిల్ ఫ్లవర్స్ కీర్తి ప్రతిష్టలు అంతకంతకు పెరిగాయి. వీరితోపాటు మణిదీప్ నూర్జహాన్ సమహార భాను శ్రీ నిశాంత్ తదితర విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి నీట్ లో హరతను పొందారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో లిటిల్ ఫ్లవర్స్ డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబులు మాట్లాడుతూపరీక్ష ఏదైనా విజయం మాత్రం లిటిల్ ఫ్లవర్స్ కే సొంతమని అన్నారు. ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడంతోపాటు ఎంసెట్ ఫలితాలలో అద్భుతమైన విజయాలు సాధించినా లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు నీట్ లోనూ ప్రభంజనం సృష్టించారని కొనియాడారు. ఈ విజయానికి ప్రధానంగా ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పాటు విద్యార్థుల తల్లితండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు సాధించిన అసాధారణ ఫలితాలు కార్పొరేట్ విద్యా సంస్థలు కూడా సాధ్యం కాలేదని స్పష్టం చేశారు. ఈ ఫలితాలతో రెట్టింపు ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు బషీర్ తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షించాలి

**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:**

ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షించాలని, లేని యెడల మానవాళి మనుగడకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా కోర్టు ఆదేశాల మేరకు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణంలో మొక్కలను నాటారు. అనంతరం కోర్టు ఆవరణంలో సేవ్ ట్రీస్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ పర్యావరణం, దాన్ని సంరక్షించాల్సిన ఆవశ్యకత గురించి మనం అవగాహన కల్పించే రోజు ఇదే అన్నారు. పచ్చని పర్యావరణం, ప్రకృతి సంరక్షణ పరిరక్షణ మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. మనం పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే భవిష్యత్ తరాలు ఆరోగ్యమైన




జీవితాన్ని గడపగలుగు తారన్నారు. ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటాలని, కాలుష్యాన్ని నివారించ డానికి తమ వంతుగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్, ఉపాధ్యక్షుడు కె. ఉమామహేశ్వర రావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన గెలుపుతో ఇల్లందులో ర్యాలీ

**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:**




ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి కొణిదెల పవన్ కళ్యాణ్ తో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యే, యంపి అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలుపొం దడంతో బుధవారం ఇల్లందులో జనసేన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రధాన రహదారిపై భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అభిమానులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమలో తనదైన శైలిలో ఉన్నత శిఖరాలు అధిరోహిం చిన విషయం అందరికీ తెలిసిందేన న్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి ఒక్కడిగా వచ్చి, తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీని కూటమిగా ఏర్పరచి నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయడం లో ప్రధాన పాత్రను పోషించి ఆంధ్రప్రదేశ్ తలరాతను మార్చారని కొనియాడారు. 2019 ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుండి పవన్ కళ్యాణ్ పోటీ చేసి ఓడిపోయిన స్థాయి నుండి, నేడు జనసేన పోటీ చేసిన ప్రతి నియోజకవర్గాన్ని గెలిపించుకొని 100 శాతం విజయాన్ని పొందే స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ రాజకీయాలలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇలాంటి విజయాలు ఇంకా ఎన్నో సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మద్ది సాయికుమార్, కడారి నటరాజ్, గోపి, బొల్లి రాజు, చంటి, బ్రహ్మం, పాషా, ప్రసన్న, నవీన్, కలీం, మధు, నజీర్, కాదిఫ్,




జనసేన ముఖ్య నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**- పోలీస్ స్టేషన్ లో మొక్కలు నాటిన ఎస్సై జీవన్ రాజు**



**జూలూరుపాడు, జూన్ 5, ప్రజాజ్యోతి**

ప్రపంచ పర్యావణ దినోత్సవ వేడుకలు జూలూరుపాడు లో ఘనంగా జరిగాయి. బుధవారం జెపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో ఎస్సై ఐ .జీవన్ రాజు చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజు కు పర్యావరణం కలుషితం అవుతుందని, మొక్కల పెంపకం ద్వారానే పర్యావరణాన్ని కాపాడు కోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో జె పి ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇడు పుల రాజు, హెడ్ కానిస్టేబుల్ దయానంద్ , బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, వైయస్సార్సీపి మండల అధ్యక్షులు లక్ష్మణ్ , శివ , పలువురు పాల్గొన్నారు

## గొర్రెల బండి పై పరమేశ్వరుని ఊరేగింపు

**బూర్గంపహాడ్, జూన్ 5, ప్రజాజ్యోతి**



నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామ నివాసి బిజ్జం కృష్ణారెడ్డి వినూత్న రీతిలో గొర్రెల బండి తో పరమేశ్వరుని చిత్రపటం తో మంగళవారం గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. దైవ భక్తితో చిన్ని బండి తయారుచేసి గొర్రె లు మోయగలిగేంత బండిని చూసేందుకు గ్రామస్తులు బార్లు తీరారు. చూపరులను ఆకట్టుకున్నారు శభాష్ కృష్ణారెడ్డి అంటూ ప్రశంసిస్తున్నారు.

## నాణ్యతమైన విత్తనాలు విక్రయించాలి



**టేకులపల్లి, జూన్ 5, ప్రజాజ్యోతి:**

రైతులకు నాణ్యవంతమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని ఎరువుల షాపుల నిర్వాహకులకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల బాబురావు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో విత్తన నిల్వలు, బిల్లు పుస్తకాలు, రైతు వారి రిజిస్టర్, ఎరువుల వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాలు, అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఒరిజినల్ రసీదును ఇవ్వాలని పేర్కొన్నారు. వానాకాలానికి సంబంధించిన విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి యందు రైతులకు జీలుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎడిఎ జి. లాల్ చంద్, ఎఓ. అన్నపూర్ణ, ఎఈ ఓపి. రమేష్, ఎం. ప్రవీణ్, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడేళ్ళ నిరీక్షణకు తెర..!

- నెరవేరిన దండు సారయ్య కోరిక
- పవన్ కళ్యాణ్ గెలుపుకై పూజలు, హోమాలు
- అస్సాంలోని శ్రీ కామక్య అమ్మ వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు
- ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీ ప్రభంజనం
- కూటమి విజయంలో కీ రోల్
- త్వరలో పవన్‌ను కలవనున్న దండు సారయ్య (సారిక)






**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:**

మనిషి ఏదైనా అనుకుంటే సాధించడం సులువనేది జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిరూపించాడని శివ శక్తి దండు సారయ్య (సారిక) అంటున్నారు. గత మూడేళ్లుగా ఇల్లందు ఆర్ అండ్ ఆర్ కాలనీ 13వ వార్డుకు చెందిన శివ శక్తి దండు సారయ్య (సారిక ) నిరీక్షణ, పట్టుదల, వివిధ రకాల ప్రయత్నాలకు తెర పడిందనే చెప్పొచ్చు. అంతేకాకుండా శివ శక్తి దండు సారయ్య (సారిక ) కృషి నెరవేరింది. 2021 నుంచి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గెలుపు కోసం అస్సాంలోని శ్రీ కామక్య అమ్మ వారి సన్నిధిలో ప్రత్యేక పూజలతో పాటు హెూమాలు, అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. శివ శక్తి దండు సారయ్య (సారిక ) పూజలు ఫలించి ఏకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన భూమిక పోషించి, కూటమి ఏర్పాటులో కీ రోల్ గా నిలిచి, అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ఎంతగానో తొడ్పాడు అందించాయనే వాస్తవం. ముఖ్యంగా కూటమి పోత్తు భాగంగా జనసేన పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాలలో ఆ పార్టీ అభ్యర్థులు ఘన



విజయం సాధించారు. జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఘన విజయం సాధించడం వల్ల శివ శక్తి దండు సారయ్య (సారిక ) త్వరలోనే జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ను కలవనుంది. శివ శక్తి దండు సారయ్య (సారిక ) చేసిన పూజలు, హెూమాలు, అన్నప్రసాద కార్యక్రమాలు అన్ని పవన్ కళ్యాణ్ దృష్టిలో ఉండడం విశేషం. శివ శక్తి దండు సారయ్య (సారిక ) నేరుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలవనుండడంతో ఎలాంటి విషయాలపై మాట్లాడడం జరుగుతుందోనన్న చర్చ ఇల్లందులో జోరుగా జరుగుతుంది.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు




**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఆదేశాల మేరకు ఇల్లందు ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో బుధవారం జియం కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జియం జాన్ ఆనంద్ మాట్లాడుతూ సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులకు ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి ఏటా జూన్ 5న జరుపుకుంటామని, మన భూమిని రక్షించడానికి, సంరక్షించవలసిన తక్షణ అవసరాన్ని గుర్తు చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం ఒక విభిన్న థీమ్ తో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఇది పర్యావరణ సమస్యలను ప్రతిబింబిస్తూ ఏకీకృత ప్రపంచ ప్రతిస్పందనను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం థీమ్ నేల పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి నేడు మనం ఎదుర్కొంటున్న పర్యావరణ సవాళ్లు విస్తారమైనవి, బహుముఖమైనవన్నారు. వాతావరణ మార్పు, అటవీ నిర్మూలన, కాలుష్యం, జీవవైవిధ్య నష్టం వంటివి మన భూ మాత యొక్క ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధానాలను రూపొందించడం, అమలు చేయడంలో ప్రభుత్వాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. సింగరేణిలో మైనింగ్ కార్యకలాపాల వల్ల గాలి, నీరు, భూ వనరులపై ప్రభావాలను పర్యవేక్షించి అధునాతన సాంకేతికతల ద్వారా వివిధ కాలుష్య నియంత్రణ చర్యలను అమలుపరచడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు 5 కోట్ల మొక్కలతో 14,680 హెక్టార్లను ప్లాంటేషన్ కిందకు తీసుకొని రావటం జరిగిందని, గని ప్రభావిత గ్రామస్తులకు 2.25 కోట్ల మొక్కలను ఉచితంగా పంపిణీ వేయటం జరిగిందని పేర్కొన్నారు. పర్యావరణ బాధ్యతతో చుట్టుపక్కల గ్రామాలలో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతల నిర్మాణాలు సాగు నీటి చెరువులలో పూడికతీత, చెక్ డ్యామ్ల నిర్మాణం, అర్బన్ పార్కుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, పర్యావరణ పునరుద్ధరణకు ప్రాధాన్యతనిస్తూ సమగ్ర గని మూసివేత, పునరుద్ధరణ ప్రణాళికలను అవలంబిస్తుందని పేర్కొన్నారు. పునరావాసం కల్పించడం, ఆవాసాలను పునరుద్ధరించడం, స్థానిక వృక్షజాలం, జంతుజాలం యొక్క పునఃప్రవేశంతో సహా జీవ-వైవిధ్యాన్ని రక్షించడానికి, పరిరక్షించే చర్యలను అమలు చేయడం జరుగుతుందని వివరించారు. అనంతరం ఉద్యోగులకు పండ్ల మొక్కలు, కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, ఐడి ఇంజనీర్ గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) జివి మోహన్ రావు, డిజియం సివిల్ రవి కుమార్, డిజియం సర్వే బాలాజీ నాయుడు, ఇతర అధికారులు దిలీప్ కుమార్, యూసఫ్, మధు బాబు, సందీప్, సాయి స్వరూప్, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి లచ్చిరాం, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- అంగన్వాడీ కేంద్రంలో మొక్కను నాటిన సీడీపీఓ: రేవతి

**కొత్తగూడెం, జూన్ 5, ప్రజాజ్యోతి:**

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలని ఐసిడిఎస్ పాల్వంచ ప్రాజెక్ట్ రూరల్ సిడిపిఓ రేవతి పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల పంచాయతీ గంగమ్మకాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. పరిశ్రమల ద్వారా విడుదలయ్యే అనేక రసా యనిక కాలుష్యాల వల్ల పర్యావరణానికి విఘాతం కలిగిస్తుందని పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని అంతరిం చిపో తున్న అడవుల ద్వారా పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని అన్నారు. అడవుల పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రభుత్వం అనేక విధాలుగా చర్యలు చేపడుతున్నప్పటికీ మానవ నిర్లక్ష్యానికి అడవుల్లో వృక్షాలను నరకటం మూలంగా నేడు పర్యావరణం ప్రమాదం లో పడిందని అందుకే విధిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అంగన్వాడి బడిబాట ర్యాలీ నిర్వ హించి 3 సవంత్సరాలు నిండిన పిల్లలను సమీప అంగన్వాడి కేంద్రం లో చేర్పించాలని అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే పోషకారంను క్రమం తప్పకుండా తీసుకోవాలని ఆరోగ్య సలహాలు సూచనలు తీసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ అశోక కుమారి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు బానోతు జ్యోతి గ్రామస్తులు పాల్గొన్నారు.



## నీట్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం






**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:**

ఎన్టిఏ ప్రకటించిన 2024 నీట్ ఫలితాలలో పట్టణంలోని శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ పత్తి శ్రీనివాసరావు తెలిపారు. బి. సాయి చంద్ 448/700 మార్కులతో ఆల్ ఇండియా 5565 ర్యాంకు, టి. భవ్య శ్రీ 442/ 700 మార్కులతో ఆల్ ఇండియా 24614వ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన మా కళాశాల విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ పత్తి శ్రీనివాసరావు, అధ్యాపక బృందం ఘనంగా సన్మానించి అభినందించారు.

## జేకే 5 ఓసీ అధికారులను అభినందించిన జీఎం



**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జెకే 5 ఓసి ఉత్తమ పర్యావరణ అనుకూల గనిగా ఎంపికై తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సంస్థ సి అండ్ యండి ఎన్. బలరాం చేతుల మీదుగా అవార్డు అందుకోవడంతో బుధవారం ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ గని అధికారులు, ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజియం సర్వే బాలాజీ నాయుడు, మేనేజర్ పూర్ణ చందర్, పర్యావరణ అధికారి ధనుంజయ రెడ్డి, అధికారులు వీర నాయక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మూడు ఆవులు మృతి





**టేకులపల్లి, జూన్ 5, ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని సుఖాలబోడు గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై 3 ఆవులు మృతి చెందిన ఘటన బుధవారం మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుఖాలబోడు గ్రామానికి చెందిన మాలోత్ ప్రవీణ్, మాలోత్ నరేందర్, మాలోత్ మోహన్ లకు చెందిన 3 అవులను ఉదయం మేతకు వదిలిపెట్టడం జరిగిందన్నారు. సుఖాలబోడు సమీపంలో రైతు వేదిక వెనుక వ్యవసాయ భూముల్లో ఉన్న రైతుల బోర్ల కోసం ఏర్పాటు చేసిన స్తంభాల మీద తీగలు గాలి దుమ్ముకి కిందపడ్డాయని తెలిపారు. ఆ విద్యుత్ తీగలు ఆవుల కాళ్లకు తగిలి విద్యుత్ షాక్ తో చనిపోయయాని తెలిపారు. మృతి చెందిన ఆవుల విలువ సుమారుగా రూ. 2 లక్షలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం ఈ రైతులను ఆదుకోవాలని సుఖాలబోడు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంపై ఏఈను వివరణ కోరగా తమ శాఖలో జరిగిన విషయం గురించి ఉన్నతాధికారుల దృష్టికీ తీసుకెళ్లి నష్టపరిహారం వచ్చేలా చేస్తామని తెలిపారు.